# దాగొడిన వెన్నెలు

## విన్నకోట సుశీలాదేవి

మద్యాహ్నం పన్నెండు గంటల సమయం.

మోహన్రావు కొట్లో కూర్చుని గుమాస్తాలు రాసిన పద్దు పుస్తకాల్ని తనిఖీ చేస్తున్నాడు.

ఆ సమయంలో వురుములేని పిడుగులా వూడిపడ్డాడు చలపతి.

అతన్ని చూసి—

"రా చలపతీ."

అంటూ ఆహ్వానించాడు మోహన్రావు. చలపతి లోపలికొచ్చి మోహన్రావు ప్రక్కన కూర్చున్నాడు.

"మోహన్రావ్. నువ్వు త్వరగా రావాలి." అన్నాడు చలపతి.

మోహన్రావు పుస్తకంలోంచి తలెత్తి—"ఎక్కడికి?" అన్నాడు.

"అదే. అక్కడికే." కన్నుగీటి నవ్వాడు. మోహన్రావుకి అర్థమైంది.

"ఇప్పుడా."

"అవును. నేను మళ్లా రెండుగంటల బస్సుకి వెళ్ళిపోవాలి రా!" అంటూ తొందర పెట్టాడు చలపతి.

బయట ఎండ మండిపోతోంది. ఆ సమయంలో చలపతి వచ్చి అలా తొందరచెయ్యడం మోహన్రావుకే మాత్రం నచ్చలేదు.

"ఇప్పుడేమిట్రా."

"ఇదిగో. నువ్వేదురు ప్రశ్న లెయ్యకుండా. ముందు. రా పోదాం."

ఇంక ఏం అనలేదు మోహన్రావు.

చలపతి అతని ముఖ్యస్నేహితుడు. అందుకే చలపతిని కష్టపెట్టడం అతనికిష్టం వుండదు.

పది నిముషాల్లో ఎక్కవుంట్లు పూర్తిచేసి గుమస్తాలని కొట్టు చూస్తుండమని చెప్పి తను చలపతి వెంట బయలుదేరాడు మోహన్రావు.

ఇద్దరూ రిక్షా ఎక్కారు. చలపతి రిక్షావాడికి గుర్తులు చెప్పాడు. అరగంట తర్వాత రిక్షా ఒక చిన్న పెంకుటింటి ముందు ఆగింది.

చలపతి రిక్షా డబ్బులిచ్చి దిగాడు. మెట్లు ఎక్కి దగ్గరగా వేసివున్న తలుపు తోశాడు. తలుపు తెరుచుకుంది. చలపతి, మోహన్రావు లోపలికొచ్చారు.

ఒక్కటే గది. మధ్యలో తడిక కట్టివుంది. ఇవతల భాగంలో ఒక మంచం, దానిమీద కొద్దిగా మాసిపోయిన దుప్పటి. మంచంపైగా వున్న దణ్ణానికి రెండు చీరలు వేలాడుతున్నాయి.

మంచం దగ్గరగా క్రింద కూర్చుని ఒక పన్నెండేళ్ళ కుర్రాడు చదువుకుంటున్నాడు.

చలపతి అతడిని చూస్తూ—"ఒరేయ్ రాజూ. మీ అక్కవుందా?" అనడిగాడు చలపతి జబర్దస్తీగా.

రాజు తలెత్తి చలపతి వేపు చూసి ముఖం చిట్లిస్తూ—"వున్నది" అన్నాడు.

చలపతి మంచంమీద కూర్చుని —"కళా. కళా." అనిపిలిచాడు. "భోజనంచేస్తున్నానండీ."

**మోహన్రావు కళావతి వేపు చూశాడు! కళావతికి నిండా ముప్ఫైఏళ్ళుంటాయేమో! అరవిచ్చిన గులాబీలా వుంటుంది ఈ అమ్మాయికి తల్లి తండ్రులుగాని, ఇంకా ఇతర బంధువులుగానీ లేరా! ఈ అమ్మాయి ఎందుకీ దారి తొక్కింది! ఇంకా ఎన్నో ప్రశ్నలు మోహన్రావు మనస్సులో**

లోపలినుండి సన్నగొంతు పలికింది మోహన్రావు అటువైపు చూశాడు. కళావతి తడిక అవతల కంచంలో అన్నం పెట్టుకుని తింటోంది.

"త్వరగా భోజనం చెయ్యి. నేను మళ్లా బస్సుకు వెళ్లాలి." అన్నాడు చలపతి హడావుడి పడ్తూ.

మోహన్రావుకి చలపతి వ్యవహారం చాలా చిరాకు కలిగించింది.

మిట్టమధ్యాహ్నం వేళ వచ్చాడు. వచ్చిన వాడు పోనీ నిదానంగా కూర్చోకూడదూ, అన్నం తింటున్న కళావతిని తొందర చేస్తున్నాడు. పీడి గొడవ వీడిదేగానీ ఎదుటివాళ్లను గమనించడు.

"అన్నం తిననీ చలపతీ."

చిన్నగా అన్నాడు మోహన్రావు. "వాళ్లే నేను బస్సుకెళ్లాలి. కళా. ఇంకా ఎంతసేపు పడుతుంది?" చలపతి చిరాగ్గా అన్నాడు.

కళావతి కంచం తీసి ప్రక్కన పెట్టి దాని మీద పళ్ళెం బోర్లించింది. మంచినీళ్లు త్రాగి తడిచేతిని కొంగుకు తుడుచుకుంటూ వచ్చింది.

"రాజూ. రత్తమ్మ ఇంటికెళ్ళి చదువుకోరా!" అంది.

రాజు లేచి వెళ్లాడు. వెడ్తూ, వెడ్తూ చలపతి వేపు అదోరకంగా చూశాడు.

ఆచూపు మోహన్రావు గుండెల్లోగునపంలా గుచ్చుకుంది. అతడుకూడా మెల్లగా లేచి బయటికొచ్చాడు. చలపతి తలుపు వేశాడు.

* * *

చలపతికి ఏలూరులో బట్టల వ్యాపారముంది. కాని అతడు వారానికి నాలుగయిదు సార్లు బందరు వస్తాడు. అతడు బందరు వచ్చేది కూడా కేవలం కళావతి కోసమే. వచ్చి



నప్పుడల్లా కళావతికి ఖర్చులకోసం డబ్బు ఇస్తుంటాడు. ఒకరోజు చలపతి మోహన్రావుకి ఒక చీర పంపుతూ దానిని కళావతికిమ్మని చెప్పాడు.

మోహన్రావు తీసికెళ్ళి ఇచ్చాడు. చీర ఇచ్చి వెళ్లిపోతున్న మోహన్రావుని చూసి—

"అదేం! అలా వెళ్లిపోతున్నారే! కాసేపు కూర్చోండి! అంది కళావతి.

కళావతి అలా అడగ్గానే మోహన్రావుకి ఏం చెప్పాలో తోచలేదు.

"పని వుందండి!" అన్నాడు మోహన్ మాటంగా. "ఫర్వాలేదులెండి. యీ పనులు ఎప్పుడూ వుండేవే?"

మోహన్రావు తప్పనిసరిగా కూర్చున్నాడు.

కళావతి మోహన్రావు కుటుంబ విషయాలు అడిగింది.

క్షణం ఆగి హఠాత్తుగా అంది,

"మా తమ్ముడు బాగా చదివి పెద్ద వుద్యోగస్తుడవ్వాలండీ! అదొక్కటే నా కోరిక!"

మోహన్రావు కళావతి వేపు చూశాడు. కళావతికి నిండా ముప్పై ఏళ్ళుంటాయేమో! అరవిచ్చిన గులాబీలా వుంటుంది! ఈ అమ్మాయికి తల్లితండ్రులు గాని, ఇంకా ఇతర బంధువులు గానీ లేరా! ఈ అమ్మాయి ఎందుకీ దారి తొక్కింది!

ఎన్నో ప్రశ్నలు మోహన్రావు మనస్సులో తలెత్తాయి! కాని వాటిని అడగలేకపోయాడు.

"ఒక్క విషయం చెప్పనా! మీరేం అనుకో కూడదు!" అన్నాడు మోహన్రావు.

"ఫరవాలేదు! చెప్పండి"

"మీ తమ్ముడు కూడా పెద్దవాడవుతున్నాడు! వాడిని ఈ వాతావరణం నుండి తప్పిస్తే మంచిది!" అన్నాడు

కళావతి వెంటనే ఏం సమాధానం చెప్పలేక పోయింది!

"మిమ్మల్ని బాధపెట్టానా!"

మోహన్రావు కళావతి ముఖంలోకి చూశాడు.

కళావతి నవ్వేస్తూ "అట్బే లేదండి! నేను చాలా రోజులనుంచి ఆ విషయాన్ని గూర్చే

ఆలోచిస్తున్నాను. కాని ఎక్కడ వుంచి చదివిద్యాలో ఆ విషయమేం నాకు తెలీదు!"

—అంది!

"ఆ విషయం గూర్చి మీరేం దిగులు పడకండి! అదంతా నేనూ, చలపతి చూసుకుంటాం!"

కళావతి ముఖం వెలిగిపోయింది!

"మీ ఋణం తీర్చుకోలేనండీ!" అంది ఆనందంగా!

ఛ! అలా అనకండి! సాటి మనిషికి సాయపడకపోతే ఇంక ఈ జీవితానికి అర్థం ఏం వుంటుంది!" అన్నాడు మోహన్రావు!

కళావతి కళ్లు చెమ్మగిల్లాయి!

"మనుషులందరూ మీలా వుంటే ఎంత బాగుండునండీ"

మోహన్రావు చిన్నగా నవ్వాడు! అంతకంటె ఏం అనాలో తోచక!

అయిదునిముషాలు కూర్చుని "వస్తానండీ!" అంటూ లేచి బయటికి వచ్చాడు మోహన్రావు!

మోహన్రావు ఆ మర్నాడే చలపతితో మాట్లాడాడు! చలపతి కూడా సహాయం చేస్తానన్నాడు! పై సంవత్సరం పట్నంలో వుంచి రాజుని చదివించడానికి అన్ని ఏర్పాట్లు చేశాడు!

నాలుగు నెలలు గడిచాయి.

రాజుని స్కూల్లో చేర్పించేందుకు పట్నం తీసికెళ్ళడానికి ఒకరోజు వుదయమే చలపతి, మోహన్రావు కళావతి ఇంటికి బయలుదేరారు!

వీధి మలుపు తిరగ్గానే కన్పించిన దృశ్యం ఇద్దరినీ కలవరపెట్టింది! కళావతి ఇంటిముందు పెద్దగుంపు వుంది! గబగబా ఇద్దరూ అక్కడికెళ్ళారు!

కళావతి క్రింద చాపమీద పడుకుని గాఢనిద్రలో వుంది! అది చూడగానే, మోహన్రావుకీ, చలపతికీ నోటమాటరాలేదు!

చలపతే ముందు తేరుకున్నాడు:

"ఏం జరిగింది! కళావతి ఎలా చనిపోయింది!" అక్కడి వాళ్ళను ఆత్రంగా ప్రశ్నించాడు!

కళావతి ప్రక్కనే కూర్చున్న ఒక ముసలావిడ కళ్లూ, ముక్కూ తుడుచుకుంటూ—

"ఏం చెప్పనుబాబూ! ఇదంతా ఆ గుంటడి మూలంగానే జరిగింది" అంది!

"ఎవరూ! కళావతి తమ్ముడు రాజేనా?" మోహన్రావు కళ్లు రాజు కోసం వెదికాయి!

"ఆడు కళావతి తమ్ముడు కాదు బాబూ! కొడుకు!"

"ఆ! కొడుకా!"

మోహన్రావు, చలపతీ ఆశ్చర్యపోయారు!

"అవును బాబూ! కళావతిని మొదటిసారి మోసం చేసిన వాడివల్ల పుట్టాడు! ఆడిని పోషించడం కోసం వృత్తిలోకి దిగింది! వాడు కొడుకని చెప్తే వృత్తికి అడ్డు అవుతుందని తమ్ముడని చెప్పుకునేది! ఇన్నాళ్లూ అలాగే సాగిపోయింది! కాని పదిరోజుల క్రితం వాడికి కళావతి తన తల్లి అని తెలిసింది; ఇన్నాళ్లూ అక్క అనుకుంటున్న కళావతి తన తల్లి అని తెలిగానే వాడు భరించలేక పోయాడు! కళావతిని నానా మాటలూ అని ఇంట్లోంచి పారిపోయాడు! అప్పట్నుంచీ మళ్లా రానేలేదు!

ఈ పిల్ల వాడు తిరిగొస్తాడని కళ్ళు కాయలు కాచేట్లు ఎదురు చూసింది. చివరకు ఇక రాడనే దిగులు కలిగి రాత్రి ఎలుకల మందుని...."

ఆవిడ దుఃఖం గొంతులో, అడ్డు పడడంలో వాక్యం పూర్తి చేయలేక పోయింది!

* * *

ప్రేమించి దగాపడిన కళావతిలాటి ఏ స్త్రీ జీవితం చూసినా ఇలాగే వుంటుందేమో!



గాడిధ

"ఈ మధ్య మా ఇంటికి నాలుగిళ్ల అవతల సంగీతం మాస్టారు అద్దెకి దిగినప్పట్నుంచే మాకు చాలా సుఖంగా వుంటోందోయ్...." అన్నాడు ఆనందం, ముకుందంతో.

"అయితే మీ పిల్లల సంగీతం నేర్చుకోవడానికిదూరంపోయే బాధ తప్పింది అంతే కదూ?" అన్నాడు ముకుందం.

"అది కాదు, ఆయన ఇక్కడికి అద్దెకి రాకముందు ఎక్కడెక్కడి గాడిదలూ మాఇంటిముందు పోగయేవి. ఇప్పుడా బాధ తప్పింది. మా ఇంటి ముందు ఒక్క గాడిదా కనబడ్డంలేదు." అన్నాడు ఆనందం.

—ఎమ్. డి. ఎగ్బాల్ పాషా (హైద్రాబాద్)

అభిప్రాయం —వాసు

